క్లుప్తంగా

మాజీ ఎమ్మెల్యే బొజ్జికి నివాళి



బొజ్జి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఎటపాక: మాజీ ఎమ్మెల్యే కుంజా బొజ్జి ప్రథమ వర్ధంతిని తుమ్మలనగర్‌లో బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బొజ్జి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండల కార్యదర్శి వెంకటేశ్వరావు మాట్లాడుతూ మూడుసార్లు భద్రాచలం ఎమ్మెల్యేగా బొజ్జి నిస్వార్థ ప్రజాసేవలందించారని కొనియాడారు. నేతలు మాధవరావు, రాము, పద్మ, హుస్సేన్ తదితరులున్నారు.

అగ్నిప్రమాద బాధితులకు వితరణ



బాధిత కుటుంబానికి నిత్యావసరాలు అందచేస్తున్న ఆశాసంస్థ ప్రతినిధులు

చింతూరు: మండలంలోని ఉలుమూరులో జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన కల్లూరి రామకృష్ణ కుటుంబానికి ఆశ స్వచ్ఛంధ సంస్థ కార్యదర్శి ఎస్‌కె సుభాని బుధవారం వితరణ అందజేశారు. సంస్థ తరపున రూ.5 వేలు నగదు, టార్పాలిన్, గూంజ్ సంస్థ సహకారంతో నిత్యావసరాలు, దుస్తులను బాధిత కుటుంబానికి అందజేశారు.

గ్రామాల్లో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే



సర్వే చేస్తున్న ప్రతినిధులు

గూడెంకొత్తవీధి: సీలేరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో దుప్పిలవాడ పంచాయతీ రాళ్ల గెడ్డ, చౌడుపల్లి గ్రామాల్లో బుధవారం జాతీయ కుటుంబ సర్వే జరిగింది. సిగ్మా రీసెర్చ్ కన్సల్టెన్సీ ఏజెన్సీ ఆధ్వర్యంలో సర్వే జరుగుతోంది. రమేష్‌నాయక్, కృష్ణానాయక్, నూకరాజులు ముగ్గురు సభ్యులతో కూడిన బృందం సర్వేలో పాల్గొంది. నిర్దేశించిన గ్రామాల్లో మ్యాపింగ్ చేసి కుటుంబ సభ్యుల వివరాలు, వారి ఆరోగ్య పరిస్థితుల వివరాలను నమోదు చేసుకున్నారు. సర్వే నివేదికలను ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పాప్యులేషన్ సర్వేకు పంపించనున్నట్టు వారు తెలిపారు.

85 మందికి వైద్య పరీక్షలు



ఆరోగ్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

వై.రామవరం: మండలంలోని దాలిపాడు గ్రామ సచివాలయం వద్ద చవిటిదిబ్బలు పీహెచ్‌సీ వైద్యాధికారి నరేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 85 మందికి వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డాక్టర్ నరేంద్ర మాట్లాడుతూ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్య భద్రత పాటించాలని సూచించారు. మ్‌ఎల్‌హెచ్‌పీలు(మినీ డాక్టర్లు), హెల్త్ సూపర్‌వైజర్లు, పీహెచ్‌సీ సిబ్బంది, సచివాలయ ఏఎన్‌ఎమ్‌లు, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

నేడు గ్రామాల్లో గడప గడపకు

జి.మాడుగుల: మండలంలో నుర్మతి సచివాలయం పరిధిలో వాకపల్లి, దనుడుకొండ, కొత్రుబయలు,పిన్నంగరుబంద, కొత్తదొడ్లు, తోకగరువు, గంగుడుబయలు, సంగంబంద, జీలుగుగొయ్యి గ్రామాల్లో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి నుర్మని మత్స్యకొండనాయుడు తెలిపారు. పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా విచ్చేస్తారన్నారు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
9966329167, 9912440601
సాక్షి

గిరిజనుల అభ్యున్నతే లక్ష్యం



చింతపల్లిలోని కార్యక్రమంలో పాల్గొన్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



రేఖపల్లి ఎస్సీకాలనీలో సంక్షేమ పథకాలు వివరిస్తున్న నేతలు



కండ్రుంలో కరపత్రాలు అందజేస్తున్న వైస్ ఎంపీపీ లలిత



గ్రామస్తులతో వైస్ ఎంపీపీ రామన్న, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రమేష్



భీరంలో గ్రామస్తులకు పథకాలు వివరిస్తున్న జెడ్పీటీసీ డాక్టర్ వెంకటలక్ష్మి



మారేడుబాకలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న గృహసారథులు, నాయకులు



జగ్గవరంలో స్టిక్కర్లు అందజేస్తున్న నాయకులు



ఇందుకూరుపేటలో కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ నేతలు

చింతపల్లిరూరల్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వలన పేద ప్రజలంతా సంతోషంగా ఉన్నారని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. జగనన్నే మా భవిష్యత్తు... మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ స్టిక్కర్లు అతికించి ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల పథకాల వలన ఏ మేరకు లబ్ధిపొందారో అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనకు గత ప్రభుత్వ పాలనకు ఉన్న తేడాలను అడిగి తెలుసుకున్నారు. పథకాల వలన లబ్ధిపొందుతున్న ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, ఎంపీపీ అనూషాదేవి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షురాలు పుష్పలత, ఎంపీటీసీలు జయలక్ష్మి, ధారలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు మోరి రవి తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ రూరల్: అరకులోయ మండలంలోని బస్కి , కొత్తభల్లుగూడ, లోతేరు, పెదలబుడు, సుంకరమెట్ట, చిన్నలబుడు, పంచాయతీల్లో జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కిల్లో రామన్న, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రమేష్ , పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి హస్తినకుమార్, కన్వీనర్లు రంజిత్‌కుమార్, రాధ, గణేష్, బాబూరావు పాల్గొన్నారు.

పాడేరు: డుంబ్రిగుడ మండలం కొర్రాయి పంచాయతీల్లో జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు పంచడి లలిత, శెట్టి ఆనందరావు, గ్రామ సచివాయ కన్వీనర్ గణపతి,మండల పార్టీ అధ్యక్షుడు శెట్టి గోపాల్, వినోద్, బాలరాజు,సింహచలం పంచాయతీ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండలంలోని కిలగాడ పంచాయతీ తరిగెడ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్, నేతలు జయదేవ్ తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలో భీరం, నుర్మతి, గడుతూరు, వంజరి, పాలమామిడి, లువ్వాసింగి, నుర్మతి, సింగర్బ, అనర్బ, తాడేవీధి, సలమరంగి పంచాయతీల్లో గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు, జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో గనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపీటీసీ మత్స్యరాస విజయకుమారి,సర్పంచ్ రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు మత్స్యకొండం నాయుడు, మాజీ ఎంపీపీ వెంకటగంగరాజు, సర్పంచ్ హనుమంతరావు, ఎంపీటీసీ చిట్టిబాబు, చిన్నబాబు ఆచారి, వెంకటరమణ, నర్సింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: వంచంగి, మారేడుబాక, లబ్బర్తి, శరభవరం, కొండపల్లి, దాకరాయి గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో మండల కన్వీనర్ రామకృష్ణ , ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, మండల సచివాలయ కన్వినర్ మురళీకష్ణ, సర్పంచ్‌లు గణలక్ష్మి, ఆదిరాజు, నేతలు వెంకటేష్‌రాజు, రైతు సలహా మండలి చైర్మన్ వెంకటరమణ, వైస్ ఎంపీపీ చంద్రులోవలక్ష్మి, రత్నరాజు, మాణిక్యాలరావు, వెంకటరమణ, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ పురం: రేఖపల్లి పంచాయతీ పరిధిలో కన్వీనర్ చీమల కాంతారావు, ఎంపీటీసీ బంధం విజయలక్ష్మి, నేతలు గంగులు, బాలు, వెంగళరావు, నరేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

దేవీపట్నం: ఇందుకూరుపేటలో జరిగిన కార్యక్రమంలో బాబ్జి, మురళీకృష్ణ, సత్యనారాయణ, కృష్ణబాబు, లక్ష్మణ్, రామకృష్ణ, గంగాధర్, కన్నయ్య, శ్రీనివాస్, శివరామకృష్ణ, భద్రం పాల్గొన్నారు.

కూనవరం:జగ్గవరం, మర్రిగూడెం, పోచవరం గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ గుజ్జా విజయ, మేరుకులం డైరెక్టర్ గంగాధర్, సర్పంచ్ పార్వతి, ఎంపీటీసీ అనంతలక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు కొండలరావు, నాయకులు గుజ్జా బాబు, భరతమూర్తి, మోహన్‌రావు, సునీత, నర్సింహారావు, లక్ష్మణ్‌రావు, చిచ్చడి మంజుల, కిషన్, భద్రమ్మ, వెంకన్న, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన సేవలే లక్ష్యం



అరకులోయ రిసార్ట్స్,లాడ్జీల ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

అరకులోయ: అరకులోయలోని రిసార్ట్‌లు, లాడ్జీల ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం బుధవారం ఏర్పాటైంది.సంఘ గౌరవ అధ్యక్షుడిగా ఎల్.బి.వెంకటేశ్వరరావు, అధ్యక్షుడిగా ముఖి సాంబ, ఉపాధ్యక్షులుగా ఎస్.లావణ్య. కె.జ్యోతి, ఆర్.గోవింద్, ప్రధాన కార్యదర్శిగా ఎల్.బి.రాజా, సంయుక్త కార్యదర్శులుగా ఉదయ్, సిమోన్, నూతన్‌ప్రసాద్, డి.పాండా, కోశాధికారిగా బి.రాఘవేంద్రరావుతో పాటు సభ్యులు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్ష,కార్యవర్గమంతా మాట్లాడుతూ అరకులోయ పరిధిలోని అన్ని లాడ్జిలు,రిసార్ట్‌లలో పర్యాటకులు,వివిధ వర్గాల ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తామన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



సిబ్బందికి సూచనలిస్తున్న ఎంపీడీవో బాపన్నదొర

రాజవొమ్మంగి: మండలంలోని పలు సచివాలయాల్లో ఎంపీడీవో బాపన్నదొర బుధవారం సందర్శించారు. రికార్డులు తనిఖీ చేశారు. గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలని, అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బంది సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రాపౌట్స్ , హైరిస్క్ గర్భిణుల గుర్తింపు రిజిస్టర్‌లను పరిశీలించారు. తాగునీటి ట్యాంకుల క్లోరినేషన్‌పై ఆరా తీశారు. చెరకుంపాలెం, తంటికొండ, జడ్డంగి, దూసరపాము, రాజవొమ్మంగి–1, శరభవరం బడదనాంపల్లి సచివాలయాత్లో సిబ్బందితో ఎంపీడీవో బాపన్నదొర సమీక్ష సమావేశాలు నిర్వహించి పలు సూచనలిచ్చారు.

విధులు సక్రమంగా నిర్వహించాలి



ఆర్వీనగర్‌లో విద్యార్థులతో ఏపీ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ సీతారాం

గూడెంకొత్తవీధి: చిన్నారులను చిరంజీవులుగా తీర్చిదిద్దే బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం భుజానకెత్తుకుందని ఇందుకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో ఐసీడీఎస్ సిబ్బంది సక్రమంగా విధులను నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ గొండు సీతారాం అన్నారు. అల్లూరి జిల్లా గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో ఆయన బుధవారం పర్యటించారు. ఆర్వీనగర్‌లోని శాంతి సాధన పాఠశాలను సందర్శించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. ఐసీడీఎస్ పీఓ జయలక్ష్మితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో గూడెంకొత్తవీధిసీఐ అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమ ఫలాలు



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి ఎంపీపీ, జెడ్పీటీసీ తదితరులు

గంగవరం : ప్రభుత్వ సంక్షేమ ఫలాలను గడప గడపకు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతోందని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. గంగవరం మండలం మర్రిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో మర్రిపాలెం, కొరమవరం, ఎల్లాపురం, గ్రామాల్లో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధనలక్ష్మి పాల్గొన్నారు. ఆయా గ్రామల్లో 430 గడపలను ఎమ్మెల్యే సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా గడప వద్దకే ప్రభుత్వ సేవలు అందించడం జరుగుతుందన్నారు. కొమరవరం, మర్రిపాలెం, గ్రామాల్లో గిరిజనులు పలు సమస్యలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బేబీరత్నం, వైస్ ఎంపీపీలు రామతులసి, గంగాదేవి, ఎంపీడీవో శ్రీనివాసులు, ఆర్ఐ ఫయాజ్ భాషా, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, ఎంపీటీసీకనకలక్ష్మి, సర్పంచ్‌లు వెంకటేశ్వర్లుదొర, రామలక్ష్మి, లక్ష్మి, మరిడమ్మ, అక్కమ్మ, మండల కన్వీనర్ అమృత అప్పలరాజు, అరకు పార్లమెంట్ జిల్లా కార్యదర్శి దిండి బాబి తదితరులు పాల్గొన్నారు.

ఆర్గానిక్ ఉత్పత్తులకు ఆదరణ



రూరల్ మార్ట్‌ను ప్రారభింస్తున్న నాబార్డ్ మేనేజర్ శ్రీనివాసరావు

వీఆర్‌పురం: ఆర్గానిక్ ఉత్పత్తులకు ఆదరణ పెరిగిందని నాబార్డ్ మేనేజర్ ఎస్. శ్రీనివాస్‌రావు అన్నారు. నాబార్డ్,ఏఎస్‌డీఎస్ స్వచ్ఛంద సంస్థల సహకారంతో పాపికొండల ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆధ్వర్యంలో రేఖపల్లిలో ఏర్పాటు చేసిన రూరల్ మార్ట్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేంద్రియ పద్ధతుల్లో పండించిన పంటలకు మార్కెట్‌లో అధిక ధరలు లభిస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్‌డీఎస్ సంస్థ డైరెక్టర్ ఉండవల్లి గాంధీబాబు, స్థానిక జెడ్పీటీసీ సభ్యుడు వాళ్ల రంగారెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు బంధం విజయలక్ష్మి, సర్పంచ్ పూనెం సరోజని,ఇన్‌చార్జ్ ఎస్ఐ బి.వెంకటేష్, వైఎస్సార్‌సీపీ నాయకుడు మాదిరెడ్డి సత్తిబాబు, ఏఎస్‌డీఎస్ సిబ్బంది నెరిపెటి రవి,సుబ్రహ్మణ్యం, కల్పనరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

అడ్డతీగల: అడ్డతీగలలోని పవనగిరి క్షేత్రంపై ఉన్న సరస్వతి దేవి ఆలయం వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం అమ్మవారికి ప్రత్యేక పూజాధికాలు నిర్వహించినట్టు క్షేత్రం వ్యవస్థాపకులు తణుకు వెంకటరామయ్య తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారికి సహస్రనామార్చన, ఖడ్గమాలార్చన, కుంకుమపూజ ఘనంగా నిర్వహించారు. తొలిపూజ గురువు సదానంద సరస్వతి స్వామీజీకి నిర్వహించిన అనంతరం అమ్మవారి విగ్రహం, ఆలయ నిర్మాణ దాతలైన సీఐ మోహన్‌రెడ్డి సుధా దంపతుల గోత్రనామాలతో పూజాధికాలు జరిపామన్నారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారన్నారు.

సీఐగా రుద్రశేఖర్ బాధ్యతల స్వీకరణ



జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అరకు సీఐ రుద్రశేఖర్

అరకులోయ: అరకులోయ సీఐగా సిహెచ్.రుద్రశేఖర్ బుధవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు.విజయనగరం స్పెషల్ బ్రాంచి సీఐగా పనిచేస్తున్న రుద్రశేఖర్‌ను ఇటీవల అరకులోయ సర్కిల్‌కు బదిలీ చేయగా,ఇక్కడ సీఐ దేముడుబాబును విశాఖకు బదిలీ చేస్తు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.అరకు సీఐగా బాధ్యతలు చేపట్టిన వెంటనే రుద్రశేఖర్ పాడేరుకు వెళ్లి జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హాను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

బాధిత కుటుంబానికి సాయం



అగ్నిబాధితునికి వితరణ అందజేస్తున్న దృశ్యం

కూనవరం: ఇటీవల పంద్రాజుపల్లి గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన పొడియం రామారావు కుటుంబానికి బుధవారం కృష్ణార్జున్ ఫౌండేషన్ ,అధ్యక్షుడు కాకునూరి కృష్ణార్జున్‌రావు బియ్యం, దుప్పట్లు, బకెట్, కూరగాయలు, నిత్యావసర సరకులు అందజేశారు. సమరతసేవా డివిజన్ కన్వీనర్ ఎస్.శ్రీనివాసరావు, బి.శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఐటీడీఏ పీవోకు అభినందనలు



ఐటీడీఏ పీవో అభిషేక్‌కు బొకె అందజేస్తున్న జెడ్పీటీసీ డాక్టర్ వెంకటలక్ష్మి

జి.మాడుగుల: పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా బాధ్యతలు చేపట్టిన అభిషేక్‌ను బుధవారం వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి తదితరులు కలిసి అభినందనలు తెలిపారు. నేతలు రమణమూర్తి, వెంకట గంగరాజు, నాయకులు నర్సింహమూర్తి, వరహాల నాయుడు పాల్గొన్నారు.

రైలు ప్రమాదాలపై అవగాహన

అరకులోయ రూరల్: మండలంలో బోసుబెడ, పానిరంగిని, బెంజిపూర్ గ్రామాల్లో ఆర్‌పీఎఫ్ సీఐ మహేష్ ఆధ్వర్యంలో రైలు ప్రమాదాల నివారణపై బుధవారం అవగాహన కల్పించారు, రైల్వే ట్రాక్‌ల వద్ద ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

మోదమ్మ తల్లి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

పెదబయలు: మన్య ప్రజల ఆరాధ్యదైవం పెదబయలు మోదకొండమ్మ తల్లి ఉత్సవాలు మే 28 నుంచి 30 తేదీ వరకు జరుగుతుందని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మజ్జి చంద్రుబాబు కమిటీ సభ్యులు తెలిపారు. అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ఉత్సవాల స్టిక్కర్లను కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. మూడు రోజుల ఉత్సవాలను అన్ని వర్గాల ప్రజలు విజయవంతం చేయాలని, కమిటీకి సహకారం అందించాలని కోరారు. ఎంపీపీ బొండా వరహాలమ్మ, సర్పంచ్ మాధవరావు, ఎంపీటీసీ బొంజుబాబు, మాజీ ఎంపీపీ కొండయ్య, మాజీ జెడ్పీటిసి సూర్యనారాయణ, ఉత్సవ కమిటీ ప్రతినిధులు పోతురాజు, సింహాచలం, చిన్ని, అంజిబాబు, చిన్నయ్య, దాస్‌పడాల్, రాధాకృష్ణ, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ప్రచార భేరి

అరకులోయ రూరల్: బిజెపి వ్యతిరేక విధానలకు నిరసనగా ప్రచార భేరి యాత్ర నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి పాచిపెంట అప్పలనర్సయ్య తెలిపారు. స్థానిక గిరిజన సంఘం కార్యాలయంలో బుధవారం సమవేశమయ్యారు. ఆయన మాట్లాడుతు ఈనెల14 నుంచి 30 వరకు జిల్లా వ్యప్తంగా బిజెపి వ్యతిరేక విధానలకు నిరసనగా సిపిఎం,సిపిఐ పార్టీలు ప్రచార భేరి యాత్ర చేపడుతున్నమన్నారు.

గ్రామాల అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

- అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

హుకుంపేట: గిరిజన గ్రామాల అభివృద్ధి సీఎం జగనన్నతోనే సాధ్యమని, శివారు ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని గూడ పంచాయతీ వల్లంగిపుట్టు, మర్రిపుట్టు, గూడ మెట్టవీధి తదితర గ్రామల్లో ఎమ్మెల్యే పాల్గుణ బుధవారం పర్యటించారు. ఆయా గ్రామల్లో 184 గడపలను ఆయన సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుతీరు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో డ్రైనేజీ, సీసీ రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నామని, మంజూరు చేయాలని గిరిజనులు విన్నవించగా ఎమ్మెల్యే స్పందించారు. గ్రామల అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమని, త్వరలో సమస్యలు తీరుస్తామని హామీ ఇచ్చారు. జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం, మండల అధ్యక్షుడు కొండబాబు, వాణిజ్య విభాగ జిల్లా అధ్యక్షుడు శామ్యేల్, వైస్ ఎంపీపీ ప్రియాంక, ఏపీవో లింగమూర్తి, సర్పంచ్‌లు బొంజుబాబు, వెంకటపూర్ణిమ, సాంబ, శ్యాంసుందర్, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కె.నాగరాజు, మాజీ ఎంపీపీ రవిప్రసాద్, మాజీ ఎంపీపీ ఉమామహేశ్వరరావు, నాయకులు భూషణ్, కోటిబాబు, సూరిబాబు, అనిల్ పాల్గొన్నారు.

కనకదుర్గమ్మ రాతి విగ్రహం వితరణ



విగ్రహాన్ని గ్రామస్తులకు అందజేసిన పవనగిరి క్షేత్రం వ్యవస్థాపకులు వెంకటరామయ్య

అడ్డతీగల: విగ్రహాల వితరణ నిర్వహిస్తున్నట్టు పవనగిరి క్షేత్రం వ్యవస్థాపకులు తణుకు వెంకటరామయ్య తెలిపారు. ఈ మేరకు గిరిజనుల కోరిక మేరకు వై.రామవరం మండలం పెరికివలస జంక్షన్‌లో ప్రతిష్ఠించుకునే నిమిత్తం పవనగిరి క్షేత్రం తరపున కనకదుర్గమ్మ రాతి విగ్రహాన్ని బుధవారం బహుకరించామన్నారు. పెరికివలస, దుమ్ములగడ్డ, చింతవలస, దుమ్మునివీధి గ్రామాల గిరిజనులు కమిటీగా ఏర్పడి వచ్చి ఈ విగ్రహాన్ని పెరికివలస జెంక్షన్‌లో ప్రతిష్ఠించుకోవడానికి పట్టుకెళ్లారన్నారు. ఒంగోలు ప్రాంతానికి చెందిన దాత శివప్రసాద్ ఆర్థిక సహకారంతో ఈ విగ్రహాన్ని గ్రామస్తులకు అందజేశామన్నారు.

సమష్టిగా పనిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కడబాల ఆనందరావు

వై.రామవరం: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఆనందరావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సమావేశానికి పూర్తిస్థాయిలో అధికారులు హాజరుకాకపోవడం దురదృష్టకరమని, ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. మండల విద్యశాఖాధికారి ఇన్‌చార్జి అయినప్పటికి సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావల్సి ఉందన్నారు. ప్రతీ సమావేశానికి ఆయన గైర్హాజరుతో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సిబ్బంది సరైన సమాధానం ఇవ్వలేకపోతున్నారన్నారు. ఈ పరిస్థితి పునరావృతమైతే ఉన్నదాధికారులకు తెలియజేస్తామని హెచ్చరించారు. మండలంలోని ప్రతీ సచివాలయం పరిధిలోని సమస్యలు అడిగి తెలుసుకుని, సంబంధిత శాఖల అధికారులతో ముఖాముఖి చర్చించి పరిష్కార మార్గాన్ని సుగమం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా పనిచేయాలని కోరారు. మండల ప్రజాప్రతినిధుల కోరిక మేరకు వై.రామవరం నుంచి మఠం భీమవరం మీదుగా గుర్తేడుకు అటవీశాఖ అభ్యంతరాలతో నిలచిపోయిన రోడ్డు నిర్మాణం విషయంపై ఆర్అండ్‌బీ, అటవీశాఖ అధికారులతో చర్చించి, ఆ రోడ్డు నిర్మాణానికి మార్గాన్ని సగమనం చేయాలని ఎంపీపీ కోరారు. వైస్ ఎంపీపీలు జోగిరెడ్డి, విశ్వమ్మ, ఎంపీటీసీలు సుబ్బలక్ష్మి, వెంకటరమణ, సర్పంచ్‌లు, తహసీల్దార్ తాతారావు, ఎంపీడీవో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బీసీల అభ్యున్నతికి కృషి



సత్యనారాయణ

రాజవొమ్మంగి: జిల్లా వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ అధ్యక్షుడిగా దూసరపాము ఉప సర్పంచ్ అధికారి సత్యనారాయణ ఎంపికైనట్టు పార్టీ మండల కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు జంగా కృష్ణమూర్తి ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ పదవికి ఎంపికయ్యేందుకు ప్రోత్సహించిన ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబుకు సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. పదవికి ఎంపికైన సత్యనారాయణను దూసరపాము సర్పంచ్ చీడి శివ, నాయకులు కనిగిరి రాజుబాబు, మంతెన ముసలయ్య, కలవలపల్లి రాంబాబు తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ బీసీల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పాడేరు డివిజన్ :
9010973030, 9010234557
Office mail : sakshiadvtvsp@gmail.com